


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# నిజామాబాద్
# కామారెడ్డి



సోమవారం 2 జూన్ 2025 4 పేజీలు


### అర్హులకు కాదని హస్తం ఉన్న వారికే
# ఇందిరమ్మ ఇండ్లు

- అర్హులకు ఇవ్వకపోవడంతో అసంతృప్తుల వెల్లువ
- తమ గ్రామాల్లో మీ పెత్తనం ఏంటని ఆగ్రహం
- నవీపేట్‌కు ఎమ్మెల్యే ఎవరంటూ ప్రశ్నిస్తున్న వైనం!
- సోషల్ మీడియాలో వైరల్





**సూర్య- నవీపేట్:**
సొంత ఇంటి కల సహకారం కోసం పేద ప్రజలు గత పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి కేటాయిస్తుండడంతో ఇల్లు లేని నిరు పేదలు సంతోషపడ్డ అర్హులకు కాకుండా అభయ హస్తం ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడంతో నిరు త్సాహానికి గురవుతున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయ కుల స్వార్థ ప్రయోజనాల కోసం తమకు కావలసిన వారిని మాత్రమే అర్హుల జాబితాలో చేర్చి మంజూరు పత్రాలను అందజేయ డంతో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రంలోని దర్యాపూర్‌లో 9 వేలకు పైగా జనాభా ఉంటే కేవలం 3 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో అందులో ఓ మాజీ ప్రజా ప్రతినిధి(మిగతా 2లో)



### ఆవిర్భావ వేడుకలకు
# సర్వం సిద్ధం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఏర్పాటును పూర్తి చేసి నట్లు అధికార వర్గాలు తెలిపాయి. జూన్ రెండో తారీఖున ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం సందర్భంగా వేడుకల్లో ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పటేల్ రమేష్ రెడ్డి (మిగతా 2లో)

## ప్రహరీ గోడ కట్టించండి సార్..

**సూర్య రాజంపేట**
రాజంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ లేకపోవడం వల్ల చిన్నారులు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడు తోందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం వారు పాఠశాల వద్ద సమావేశమై స్పందన కోరుతూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రహరీ లేకపోవడంతో పశువులు స్వేచ్ఛగా పాఠశాల ఆవరణలోకి ప్రవేశిస్తున్నాయని, (మిగతా 2లో)



## కామారెడ్డి జిల్లాలో 30 (30)ఏ పోలీస్ యాక్ట్ అమలు

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది**
జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా. ఎస్పీ. యం. రాజేష్ చంద్ర తెలిపారు.కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని (మిగతా 2లో)



### తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ దినోత్సవ సందర్భంగా
## అత్యుత్తమ సేవలు చేసిన పోలీసులకు సేవా పథకాలు

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** 2లో




# విలేకరులు కావలెను
జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**కామారెడ్డి జిల్లా**

•బిచ్కుంద •జుక్కల్ •మద్నూర్ •వర్ని •పిట్లం •కోటగిరి
•నసురుల్లాబాద్, •రుద్రూర్ •మాచారెడ్డి •కామారెడ్డి రూరల్,
•దోమకొండ •సదాశివ నగర్ •తాడ్వాయి

**అర్హతలు:** 1. జర్నలిజంపై ఆసక్తి,
2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య
ఆసక్తి గలవారు సంప్రదించగలరు
సెల్: 630 3440 671,98499 24826

## తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ దినోత్సవ సందర్భంగా

# అత్యుత్తమ సేవలు చేసిన పోలీసులకు సేవా పథకాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ లోని వివిధ విభాగాలలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రతిష్టాత్మకంగా అందించే ఉత్తమ సేవా పథకాలు సేవా పథకాలు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రకటించారు. సందర్భంగా కామారెడ్డి జిల్లా నుండి మొత్తం 17 మంది పోలీసు అధికారులకు ఈ ఉత్తమ సేవా పథకాలకు అర్హులయ్యారు అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఒకటి ఉత్తమ సేవా పథకాన్ని 16 సేవ పథకాలు అందుకున్నారు. ఉత్తమ సేవా పథకం కే లింగయ్య ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కామారెడ్డి, శివ పథకాలు పొందిన అధికారులు ఇన్స్పెక్టర్ సి సి ఎస్ కామారెడ్డి ఎస్ శ్రీనివాస్, ఎస్సై బిక్నూర్ దత్తాత్రేద్రి గౌడ్ ఎస్ ఐ కామారెడ్డి ఏ శ్రీనివాస్ ఏ ఆర్ ఎస్ ఐ సత్యనారాయణ రెడ్డి కామారెడ్డి,ఎ అర్ హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ గాంధారి రవికుమార్, కానిస్టేబుల్ సిసిఎస్ కిషన్, ఎ ఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్,కానిస్టేబుల్ ఎస్ఐ దోమకొండ సుబ్రహ్మణ్య చారి ఏఎస్ఐ మాచారెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎస్ఐ బిచ్కుంద శంకర్వెడ్ కాన్స్టేబుల్ రామారెడ్డి కృష్ణమూర్తి,ఎ అర్ హెడ్ కానిస్టేబుల్ సత్యం గౌడ్, కానిస్టేబుల్ ఎస్బిఐ లక్ష్మణరావు, కానిస్టేబుల్ దేవేందర్ పోలీస్ కానిస్టేబుల్ రాజ్ కుమార్, లు ఎన్నికయ్యారని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని పోలీసు అధికారుల సేవలను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రస్థాయి పురస్కారాలను ప్రకటించడం జిల్లాకు గర్వకారణం అని ఇది పోలీస్ శాఖ పనితీరు అధికారుల నిబద్ధత సేవా తత్పరతకు ప్రతికలుగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పురస్కారాలను కోసం ఎంపికైన అధికారులను జిల్లా ఎస్పీ రాజ్యాంగ అభినందించారు.

## మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని రేషన్ దుకాణాల్లో ఆదివారం మూడు నెలల కోసం ప్రభుత్వం పంపిన 700 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తగినంత బియ్యం అందజేయడంతో కార్డుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నెలా ప్రభుత్వం వినియోగదారులకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయడంలో విశేష శ్రద్ధ తీసుకుంటోందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ పంపిణీ కార్యక్రమం ఎలాంటి అవ్యవస్థలేకుండా, పారదర్శకంగా కొనసాగినట్లు అధికారులు తెలిపారు. శుభ్రత పాటిస్తూ, వరుసలు ఏర్పాటు చేసి, సామాజిక దూరాన్ని పాటిస్తూ రేషన్ పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి సేవలు అందించారని ప్రజలు తెలిపారు. రేషన్ డీలర్లు నిర్దిష్ట సమయంలో హాజరై, విధిగా కాపీలను నమోదు చేసి పంపిణీ నిర్వహించారు. ఈ రకం సమర్థవంతమైన విధానాన్ని భవిష్యత్తులోనూ కొనసాగించాలని వినియోగదారులు కోరుతున్నారు. సామాన్యులకు అవసరమైన నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం.

# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుల నియామకం

**సూర్య,లింగంపేట్**

ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ అన్నారు. ఆయన ఆదివారం లింగంపేట్ మండలంలోని అయ్యాపల్లి,సజ్జన్పల్లి,ఎక్కపల్లి గ్రామల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాను సారం, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అబిష్టం మేరకు నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అయ్యాపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సల్ల చిన్న మల్లయ్య,సజ్జన్పల్లి లో కిష్టయ్య,ఎక్కపల్లిలో డాక్టర్ పోచయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుక పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మండల కోఆర్డినేషన్ కమిటీ మెంబర్లు అట్టెం శ్రీనివాస్,సాయికుమార్,ఏఎంసి డైరెక్టర్లు గోపాల్, పుల్ సింగ్,కాంగ్రెస్ నాయకులు శంకరప్ప, మన్నే బాలయ్య,సుప్పాల రాజు,గోనే లింగం,పిల్లి శ్రీను,చల్ల మల్లయ్య,తిరుపతి,శంకర్,సిద్ధి రాములు, యాదయ్య, దేవయ్య,విట్టల్, రాములు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్నూరు కాపు విద్యార్థులకు ఘన సన్మానం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్నూరు కాపు విద్యార్థులకు ఆదివారం మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో లింగంపేట్ మున్నూరు కాపు సంఘం తరపున ఘనంగా సన్మానించడం జరిగిందని మున్నూరు కాపు మండల అధ్యక్షుడు గుండ బాలకిషన్ తెలిపారు. పదవ తరగతిలో లింగంపేట్ మండల టాపర్ గా నిలిచిన మున్నూరు కాపు విద్యార్థి తోట నిక్షయ్ ను మంచి మార్కులు తీసుకువచ్చిన 12 మంది విద్యార్థులను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కష్టపడి చదువుతే ఉన్నతమైన స్థానంలో ఉంటూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సాపూర్ డిఎల్పిఓ ఉద్యపురి సాయిబాబా మాట్లాడుతూ స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోని ప్రతి విద్యార్థి ఎదగాలన్నారు. చదువుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకులు కాదని విద్యార్థి దశనుండే క్రమశిక్షణతో ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల గౌరవ అధ్యక్షుడు చేపూరి పోశెట్టి, కోశాధికారి సబ్బిడి అంజయ్య,గంగరాజు,చందు, లక్ష్మీనారాయణ,అనురాజు,ఉదేశ్,కాశీరాం, విద్యార్థులు,విద్యార్థుల తల్లి,దండ్రులు పాల్గొన్నారు.



## పాతికేళ్లకు కలుసుకున్న పాత స్నేహితులు...

**సూర్య- నవీపేట్:**

పాతికేళ్ల తర్వాత స్నేహితులంతా ఒక దగ్గర కలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఎంజాయ్ చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తున్నారు. నవీపేట్ జిల్లా ప్రజా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో 1999-2000 ల విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పోతంగల్ లో గల ఎం ఆర్ ఎల్ గార్డెన్ లో ఒకే చోట చేరి చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. బాల్యమిత్రులు ఒకరి యోగక్షేమాలు మరొకరి అడిగి తెలుసుకొని, సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా 25 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సన్న, రామారావు, గంగన్న సంజీవ్ లను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అంతకుముందు విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలను యాది చేస్తున్నారు. రోజంతా పిల్ల పాపలతో కలిసి ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుదీర్ఘకాలం తర్వాత బాల్య మిత్రులు అందరు కలిసి ఒకచోట చేరి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని అన్నారు. తాము భిన్న రంగాల్లో స్థిరపడ్డామంటే తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల కృషి ప్రోత్సహిమే ప్రధాన కారణమని తెలిపారు.

## అర్హులకు కాదని హస్తం ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు..

(మొదటి పేజి తరువాయి)

ప్రమేయం ఉండడంతో స్థానికంగా తమ రాజకీయ భవిష్యత్తు ఏమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు కాకపోవడంతో దర్యాపూర్ కు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మండల కేంద్రంలో ఆదివారం దీక్ష చేపట్టి తమ అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. ఇటీవల నారాయణపూర్, జన్నేపల్లి, నవీపేట్, నాగేపూర్, మద్దేపల్లి గ్రామాలలో ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలోనే పర్యటించిన ప్రతి గ్రామంలో అర్హులైన నిరుపేదలు మాజీ ప్రజా ప్రతినిధితో వాగ్వాదానికి దిగి నిరసన వ్యక్తం చేస్తూ నిలదీశారు. గూడు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని భావిస్తున్న స్థానికంగా ఉన్న నాయకుల స్వార్థ ప్రయోజనాలకు ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోంది దీని ప్రభావంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందని భావిస్తున్నారు. చాలాచోట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యులే లబ్ధి దారులుగా ఉండడం, గత బిఆర్ఎస్ నాయకులు లేదా వారి కుటుంబ సభ్యుల పెత్తనమే ప్రస్తుతం సైతం నడుస్తుండడంతో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజల్లో నిరసనలు వ్యక్తమవుతూనే ఉన్నాయి.

## ప్రహరీ గోడ కట్టించండి సార్..

(మొదటి పేజి తరువాయి)

విషపూరిత పురుగులు, పాములు వంటివి పిల్లలకు ప్రమాదకరంగా మారుతున్నాయని చెప్పారు. పిల్లల భద్రత దృష్టిలో ఉంచుకుని తక్షణమే ప్రహరీ నిర్మించాలని వారు కోరారు. విద్యార్థులు భయంతో పాఠశాలకు రాకుండా పోవచ్చని, దాని ప్రభావం విద్యా ప్రగతిపై పడనిదని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కనీస భద్రతను కల్పించడం ప్రభుత్వ కర్తవ్యమని గుర్తుచేశారు. తలుపులు లేకుండా ఆవరణ మైదానంగా మారిన బడి ప్రాంగణంలో శుభ్రత కూడా లేకుండా పోయిందని, కొన్ని సందర్భాల్లో పశువులు పిల్లలపై దాడికి తెగబడిన సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి త్వరలో పాఠశాలలు ప్రారంభమయ్యే ముందు ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు..

## ఆవిర్భావ వేడుకలకు సర్వం సిద్ధం

(మొదటి పేజి తరువాయి)



అజరవుతున్నట్లు జిల్లా కలెక్టర్ఆశీష్ సర్వాన్ తెలిపారు. వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాట్లు చేసినట్లు సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు ముఖ్యఅతిథిగా రమేష్ రెడ్డి జాతీయ పతాకవిష్కరణ చేస్తారని అనంతరం జిల్లా పురోగతిపై ముఖ్యఅతిథి ప్రసంగం మరియు అధికారుల ప్రసంగం 9:50కి సంస్కృతిక కార్యక్రమాలు 10 నిమిషాలకు ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ వికాసం లబ్ధిదారులకు మంజూరి పత్రాలు మరియు భూభారతి ఉత్తర్వులు అందజేస్తారు 10.45 కు శకటాల ప్రదర్శన చేస్తారని అనంతరం వందన సమర్పరం ఉంటుందని దీంతో కార్యక్రమం ముగిస్తున్నట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు కామారెడ్డి పట్టణ ప్రముఖులు తదితరులు హాజరవుతారని వారు తెలిపారు.

## కామారెడ్డి జిల్లాలో 30 (30)ఏ పోలీస్ యాక్ట్ అమలు....

(మొదటి పేజి తరువాయి)

కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మారుతున్న సామాజిక పరిస్థితులను రూపకల్పన చేస్తుంది

## - తెలంగాణ రచయితల వేదిక - ఆచార్య జయదేవ్ తిరుమల్ రావు

**సూర్యకామారెడ్డి, జిల్లా ప్రతినిధి**



మారుతున్న సామాజిక పరిస్థితులను తెలంగాణ రచయితల వేదిక సంఘం ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రణాళికలను రూపకల్పన చేస్తూ ఆచరణలో ఉంచుతున్నట్లు ఆచార్య జయదేవ్ తిరుమలరావు అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బిఈడి కళాశాలలో తెలంగాణ రచయితల వేదిక రెండవ జిల్లా మహాసభల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి కామారెడ్డి జిల్లా తెలంగాణ రచయితల వేదిక సంఘం అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్ష అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య స్థాపకురాలు విమలక్క మాట్లాడుతూ సరిహద్దుల ఆవల శత్రువులతో శాంతి చర్చలు జరుపుతున్న పాలకులు దేశంలో తమ బిడ్డలతో చర్చలు జరపడానికి మాత్రం విముఖం గా ఉన్నారని అన్నారు. తన బిడ్డలను తానే చంపుకునే స్థితికి దిగజారిందని అన్నారు. దేశ సహజవనాన్ని అటవీ సంపదలను కార్పొరేట్ శక్తులకు ధారా ధాత్తం చేయడానికి ఆదివాసుల హక్కులను కాలరాస్తూ మానవ భావనానికి పూనుకున్నారని తెలిపారు. కవులు రచయితలు పాలకుల గుడ్డును బట్ట బయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక వివిధ జిల్లాల నుంచి వచ్చిన రచయితలు నాగభూషణం భూముల వెంకటేశ్వర్లు ఊదారి నారాయణ జి లచ్చయ్య యాదగిరి తాడేపు లక్ష్మణ్ ప్రేమ్లాల్ నారాయణ గౌడ్ సి వి కుమార్ తోకల రాజేశం నర్సింహారెడ్డి మోహన్ లింగం రామచంద్రం విజయశ్రీ మోహన్ రాజ్ రామచంద్రం బాలు తదితరులు పాల్గొన్నారు.

**తెరవే రెండవ జిల్లా మహాసభలు విజయవంతం**

ఆద్యకళను పరిరక్షించుకోవాలి తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెండవ మహాసభలను కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా తెరవే అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్షక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఆద్యకళ వ్యవస్థాపకులు ఆచార్య జయధీర్ తిరుమలరావు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించడం జరిగింది. తెరవే రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాష,సాహిత్యం,సంస్కృతుల పరిరక్షణ కోసం తెరవే నిరంతరం కృషి చేస్తున్నదని అందులో భాగంగానే ఆచార్య జయదీర్ తిరుమలరావు ఆధ్వర్యంలో ఆద్యకళ ను స్థాపించడం జరిగిందని తెలిపారు. గత ఐదు దశాబ్దాలుగా తిరుమల రావు అలుపెరుగకుండా ఆదివాసీ,గిరిజన,జానపద కళాఖండాలు, పనిముట్లు,సంగీత వాద్య పరికరాలను సేకరించి భావితరాలకు వారసత్వంగా అందించేందుకు జీవితకాలం శ్రమించారని తెలిపారు. అలాంటి ఆద్యకళకు శాశ్వతంగా మ్యూజియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే కొంతమంది విద్యార్థులను ఎగదోసి ఆద్యకల ను వ్యతిరేకిస్తున్నారని, దీనిని తేరవే తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం,ప్రజాస్వామ్యవాదులు, కవులు,రచయితలు స్పందించి ఆద్యకళ ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆచార్య జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ తేరవే ఉద్యమ కాలం నుండి ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని,మారుతున్న సామాజిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రణాళికలను రూపొందించుకుంటూ కార్యక్రమాల రూపకల్పన చేస్తూ ఆచరణలో ఉంచాలని సూచించారు. తేరవే నిబద్ధతతో పని చేస్తున్నందునే గతంలో తెలంగాణ రచయితల వేదికను నిషేధించాలని ప్రయత్నించారని తెరవే ఏనాడు వెనుకంజవేయ లేదని తెలిపారు. మారుతున్న దేశకాల పరిస్థితుల్లో కవులు, రచయితలు మౌనంగా ఉండడం ప్రమాదకరమని మరింత నిబద్ధతతో కవులు కలాలతో చైతన్య పరుస్తూ ముందుకు నడిపించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. తెరవే తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే తెలంగాణ అస్తిత్వ, భాషా,సంస్కృతుల పరిరక్షణకు పూనుకోవాలని సూచించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపకురాలు విమలక్క మాట్లాడుతూ సరిహద్దుల ఆవల శత్రువులతో శాంతి చర్చలు జరుపుతున్న పాలకులు దేశంలో తమ బిడ్డలతో చర్చలు జరపడానికి మాత్రం విముఖంగా ఉన్నారని తన బిడ్డలను తానే చంపుకునే స్థితికి దిగజారిందని దేశ సహజ వనరుల్ని,అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయటానికే ఆదివాసుల హక్కులను కాలరాస్తూ,మానవ హననానికి పూనుకున్నదని తెలిపారు. కవులు, రచయితల పాలకుల గుట్టును బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక సంఘం వివిధ జిల్లాల నుండి వచ్చిన రచయితలు, గాజోజు నాగభూషణం, భూర్ల వెంకటేశ్వర్లు,ఉదారి నారాయణ,జి లచ్చయ్య,యాదగిరి ఆడేపు లక్ష్మణ్ ,ప్రేమ్ లాల్, నారాయణ గౌడ్,సి వి కుమార్, తోకల రాజేశం,నర్సింహారెడ్డి, మోహన్, లింగం, రామచంద్రం, విజయశ్రీ,మోహన్ రాజ్, రామచంద్రం లు పాల్గొన్నారు.

## తాండూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలములోని తాండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991౹ 1992 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. సుమారు 33 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ద్వారా తిరిగి ఒకే చోట కలిసి తము విద్యార్థి దశలో పాఠశాలలో చదువుకున్న పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంగారెడ్డి శ్రీనివాస్,బాలాజీ,దేవయ్య, శ్రీనివాస్,రవీందర్ రెడ్డి,కరీం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పై ఉన్న రాళ్లను తొలగించిన ఎస్సై

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని చౌట్ పల్లి గ్రామం నుండి ఏమిర్ నగర్ వెళ్లే రోడ్డు పై ఉన్న రాళ్ళను ఎస్సై జి.అనిల్ రెడ్డి స్వయంగా ఇతరుల సహాయంతో తొలగించి వాహనదారులకు రోడ్డు పై ప్రయాణం చేస్తున్న ప్రజలకు ప్రమాదం లేకుండా సురక్షితమైన మార్గాన్ని కల్పించాడు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కానీ రైతులు కానీ రోడ్డు పై%ఎ%రాళ్లను పెట్టి వాహనదారులకు ప్రయాణం ఇబ్బంది చేయకూడదు అని మీరు చేసే చిన్నపాటి పొరపాటు వల్ల వాహదరులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని,రాత్రి వేళ రాళ్లు వాహనదారులకు కనబడక ఎన్నో ప్రమాదలకు గురైచాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని ఎస్సై జి.అనిల్ రెడ్డి తెలిపారు..

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలోని హాసా కొత్తూర్ గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రతిభ అనే విద్యార్థిని 9వ తరగతి చదువుతూ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ తెలిపారు. నిజామాబాద్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరచిన ప్రతిభను ఎంపిక చేసే కమిటీ రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఈ నెల 4 నుండి 6 తేదీ వరకు మూడు రోజులపాటు నల్గొండలో జరిగే పోటీలకు ప్రతిభ పాల్గొంటుంది అని అతను తెలిపారు. ప్రతిభకు శిక్షణ ఇచ్చిన పాఠశాల పిడి మాధురిని ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయుల బృందం మరియు స్కూల్ మానేజ్మెంట్ కమిటీ తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ప్రతిభను కళను గుర్తించి అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసిన

### - జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ చైర్మన్/Ex మున్సిపల్ కౌన్సిలర్ పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్, కమిటీ సభ్యులు మరియు అధికారుల సమక్షంలో 31 వ వార్డులో అర్హులైన 18 మందికి ఓపెన్ ప్లాట్లు ఉన్న వారికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. అలాగే నలుగురికి ఆ ఓపెన్ ప్లాట్ లో ముగ్గు పోసి ప్రారంభించిన పాక రవి ప్రసాద్ గంగపుత్ర 18 మంది లబ్ది దారులు తొందరగా ప్రారంభిస్తే రెండవ లిస్టులో మరి కొంతమందికి ఇప్పించడానికి అవకాశం లభిస్తుందని ఇదీ పేదల ప్రభుత్వమని పేదలకు నిరంతరాయంగా సహకరించే ప్రభుత్వమని తెలియజేసిన టి పి సి సి ఫిషర్మెన్ కమిటీ కార్యదర్శి పాక రవి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు స్థానిక వార్డు లబ్ధిదారులు వార్డు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల పాలై ఆటో డ్రైవర్ మృతి

**సూర్య /కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



చేసిన అప్పులు తీరకపోవడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు తో ఆటో నడవక మరిన్ని అప్పులు ఎక్కువై జీవితంపై విరక్తి చెంది వాటర్ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం గర్గుల్ గ్రామానికి చెందిన గుంటి కాడి నర్సింలు ఆటో నడిపితూ జీవనం సాగిస్తున్నాడు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటో నడపకపోవడంతో కుటుంబాన్ని సాకడానికి అప్పుల పాలయ్యాడు. అంతకుముందే అప్పులు ఉండగా ఆటో నడవకపోవడంతో ఫైనాన్స్ కిస్తులు కట్టడానికి డబ్బులు లేక మరిన్ని అప్పులు కావడంతో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతని కుటుంబం వీధిన పడింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆటో డ్రైవర్ సంఘం నాయకులు కోరారు.

## డ్రైవింగ్ చేస్తూ పట్టు బడ్డ 36 మంది మైనర్లు.

**సూర్య - మోపాల్**




నిజామాబాద్ జిల్లాలో మైనార్ల డ్రైవింగ్ పై పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరధిలో మైనర్లు వాహనాలు నడిపితే కఠినంగా వ్యవహారిస్తున్నారు. దింతో పాటు పోలీసులు వినూత్న ప్రచారానికి శ్రీ కారం చుట్టారు. వారం రోజులుగా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ 36 మంది పోలీసులకు చిక్కడం చర్చనీయంశంగా మారింది. దింతో సీపీ ఆదేశాలమేరకు వారితో నగర ప్రధాన కుడళ్ళలో ప్లకార్డులతో ప్రచారం చేయించారు. డైవింగ్ మోజులో పడి ప్రమాదాలు జరిగితే తల్లి దండ్రులకు శోకం మిగల్చ వద్దని సూసిస్తూ ప్లకార్డులతో పదర్శించారు.

## విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి చెందిన ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మేజర్ వాడి గ్రామానికి చెందిన కోడె లక్ష్మయ్య ప్రతిరోజు మాదిరిగా పశువులను మేతకు తీసుకెళ్లగా గ్రామ శివారు పరిధిలోని 16 హెచ్ పి . ట్రాన్స్ ఫార్మర్ వద్ద పశువులు మేత మేస్తుండగా ఒక ఆవు మేతమేస్తున్న క్రమంలో ట్రాన్స్ ఫార్మర్ ను తక్కువ ఎత్తులో ఏర్పాటు చేసుకోవడంతో ట్రాన్స్ ఫార్మర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు లక్ష్మయ్య తెలిపారు. ఆవు విలువ సుమారు 45 వేల రూపా యల వరకు ఉంటుందని తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసుకున్న రైతులు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడం వల్లే తన ఆవు మృతి చెందిందని లక్ష్మయ్య ఆరోపించాడు. విద్యుత్ షాక్ తో తన ఆవు మృతి చెందడంతో తీవ్ర నష్టం వాటిలిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.